తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
శుక్రవారం
6 జూన్ 2025
పేజీలు : 08
Follow :

# భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ములుగు ప్రతినిధి, జూన్ 05(జనంసాక్షి) :** భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ సూచించారు. గురువారం ములుగు మండలం ఇంచర్ల గ్రామం రైతు వైదిక లో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పాల్గొన్నారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకే ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇప్పటికే వెంకటాపూర్ మండలంలో పైలెట్ ప్రాతిపదికన రెవెన్యూ సదస్సులు జరిపి, క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేశామని అన్నారు. ప్రస్తుతం జిల్లాలోని మిగతా 09 మండలాల్లో గల అన్ని రెవెన్యూ గ్రామాలలో ఈ నెల 20వ తేదీ వరకు సదస్సులు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించామని తెలిపారు. భూ రికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్-బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సదస్సులలో స్వీకరించి భూభారతి కొత్త చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువు లోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. నిర్ణీత షెడ్యూల్ ను అనుసరిస్తూ ఆయా గ్రామాలలో అధికారులు ఉదయం నుండి మిగతా 8లో..



## నూతన ఆస్పత్రులను ప్రారంభించిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్ రూరల్, జూన్5(జనం సాక్షి) :** జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన అరుణ్ రెడ్డి ఆర్థోపెడిక్ ఆస్పత్రి,నవ్య క్లినిక్ లను నిర్మల్ శాసనసభ్యులు మహేశ్వర్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి,బిజెపి నాయకులు ముత్యంరెడ్డి, మెడిసమ్మరాజు,సాదం అరవింద్,నూతులభూపతి రెడ్డి, ఆస్పత్రి నిర్వాహకులు డాక్టర్ అరుణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా ఎక్కెల 163వ జాతీయ రహదారి

- పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజల రక్షణ కోసం రోడ్డు మరమ్మతులు

వార్త మెయిన్ 7లో

## భూసమస్యల పరిష్కారానికి భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులు



- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ బ్యూరో,జూన్ 5 (జనం సాక్షి) :** ప్రజల భూ సంబంధిత సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.గురువారం మామడ మండలంలోని ఆరేపల్లి గ్రామంలో నిర్వహించిన భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూభారతి చట్టాన్ని రూపొందించి అమలులోకి తెచ్చిందని తెలిపారు. కుంటాల మండలంలో ఇప్పటికే పైలట్ ప్రాజెక్టు కింద సదస్సులు విజయవంతంగా నిర్వహించామని,ఇప్పుడు రెండో విడత భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులు ఈనెల 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు జిల్లాలో నిర్వర్తించబోతున్నామని చెప్పారు.గ్రామ రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు తమ భూ సమస్యలపై దరఖాస్తులు సమర్పించి పరిష్కారం పొందవచ్చని తెలిపారు.సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను అధికారులు సక్రమంగా రిజిస్టర్లలో నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గ్రామంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి,తహసిల్దార్ శ్రీనివాస్,రెవెన్యూ అధికారులు,సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పోడు రైతులకు ఆర్ఎస్పీ అండ



**చింతలమానెపల్లి జూన్ 5 (జనం సాక్షి) :** మండలం లోని దిందా గ్రామంలో అటవీ అధికారులు అరాచకాలు, రైతుల పంట భూముల్లో మంచెలు వేసుకొని ఉంటూ అటవీశాఖ సిబ్బంది, రైతులను అడ్డుకుంటున్నారని తెలుసుకొని గురువారం రోజున దిందా గ్రామాన్ని సందర్శించి పోడు రైతుల ధర్నాకు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మూడు నెలలుగా రైతులు, మహిళలు పోరాడుతున్నా కనికరించని కాంగ్రెస్ ప్రభుత్వం, పైగా కేసులు పెట్టి జైలుకు పంపుతామంటూ పోడు రైతులకు బెదిరిస్తున్నారు. రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇంచార్జి మంత్రి సీతక్క, స్థానిక ఎమ్మెల్సీ దండె విఠల్, ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు ఇలా ఎంత మందిని కలిసినా దొరకని న్యాయం అని వెలపోసుకుంటున్న రైతులు. మరో పది రోజుల్లో భూమి దున్నుకోకపోతే ఈ సంవత్సరం పస్తులు ఉండక తప్పదని రోదిస్తున్న మహిళలు. అక్కడి రైతులు పండించేదే ఒకే ఒక పంట, అది కూడా వర్షాధార పంట. వర్షాకాలం వచ్చినా ఇంకా భూములకు రానివ్వని అడవి శాఖ అధికారులు.

400 కుటుంబాలు, 1200 ఎకరాల భూమిని గత 40 ఏళ్లుగా సాగు చేసుకుంటుంటే అడ్డుకుంటున్న రేవంత్ సర్కార్. అవసరమైతే అడవి చుట్టూ 30 మీటర్ల వరకు వదిలేసి అటవీ సంరక్షణ కోసం కృషి చేస్తామని చెబుతున్నా వినడం లేదు. హైదరాబాద్ లో కంచ గచ్చిబౌలి అడవిని రాత్రికి రాత్రే ధ్వంసం చేస్తే ఎంత మంది మీద కేసులు పెట్టారని నిలదీసిన ఆర్ఎస్పి . కంచ గచ్చిబౌలిలో ఒక న్యాయం దిందా లో మరో న్యాయమా అంటూ ప్రవీణ్ కుమార్ ఆగ్రహం.

లగచర్ల రైతుల వలే, దిందా రైతులను జైలుకు పంపే కుట్ర చేస్తున్న సర్కార్. కొండా సురేఖ మరియు సీతక్క మహిళా మంత్రులుగా ఉండి, దిందా లో చంటి పిల్లలను ఎత్తుకొని ధర్నా చేస్తున్న మహిళల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆవేదన. గత మూడు నెలలుగా రాత్రింభవళ్లు పోరాడుతుంటే, ధర్నా చేసిన వారందరిపై కేసులు పెట్టి జైలుకు పంపిస్తామని బెదిరిస్తున్న అధికారులు. వారిని పాకిస్తాన్ పౌరులు లేదా పాకిస్థాన్ సైనికులుగా చూస్తూ, ఊరంతా ఖాళీ చేయాలని బెదిరిస్తున్న అధికారులు. భూమి లేకపోతే బతుకు లేదంటూ,1986 లో ఈ గ్రామం ఏర్పాటైనప్పటి నుండి నేటికీ వ్యవసాయం చేస్తూనే బతుకుతున్నామంటున్న రైతులు. 1986 లో వచ్చిన గోదావరి వరదల తర్వాత రెవెన్యూ అధికారులు, ఫారెస్ట్ అధికారులు అందరూ సర్వే చేసి ఈ గ్రామం ఏర్పాటు చేశారు. అప్పటి నుండి ఇక్కడే జీవనం సాగిస్తు బతుకుతున్న రైతులు.

ఎన్నడూ లేని విధంగా కొత్త సమస్యలు సృష్టిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం. గతంలో కెసిఆర్ ప్రభుత్వం జిపిఎస్ ఆధారంగా సర్వే నిర్వహించి రైతులకు అండగా నిలబడ్డారంటున్న రైతులు. కేసిఆర్ రైతు సంక్షేమ ప్రభుత్వం నడిపారంటూ, రైతు బంధు, రైతు భీమా ఇచ్చి ఆదుకున్నారని చెబుతున్న రైతులు. పొంగులేటి, సీతక్క చెప్పినా అటవీ అధికారులు వినకుండా మిగతా 8లో..

## రైతుల నుండి దరఖాస్తులు స్వీకరణ



**నూగూర్ వెంకటాపురం జూన్ 4(జనంసాక్షి):** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని బర్ల గూడెం గ్రామ పంచాయతీ లో భూ భారతి చట్టం, రెవిన్యూ సదస్సు డిప్యూటీ తహసీల్దార్ మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. పంచాయతీ పరిధిలో ఉన్న వివిధ గ్రామాల ప్రజలు వచ్చి భూ సమస్య లపై దరఖాస్తులను అధికారులకి అందజేశారు.డిప్యూటీ తహసీల్దార్ మహేం దర్ మాట్లాడుతూ భూ భారతి, రెవిన్యూ సదస్సు రైతులు అందరు సద్విని యోగం చేసుకోవాలని తెలిపారు. ఈ రెవిన్యూ సదస్సు లో ప్రతి రైతు సాగు లో ఉండి పట్టా లేకుండా ఉంటే పట్టా కొరకు దరఖాస్తు చేసుకోవచ్చు అని అన్నారు. భూమి కి సంబందించిన ప్రతి సమస్య భూ భారతి చట్టం ద్వారా పరిష్కరించబడతాయని అన్నారు. ఈకార్యక్రమంలో భూ భారతి ఆపరేటర్, పంచాయతీ కార్యదర్శి మౌనిక, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

### భూభారతి రెవెన్యూ సదస్సును

## సద్వినియోగం చేసుకోవాలి



**నెరడిగొండ జూన్5(జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని మండల డిప్యూటీ తహశీల్దార్ మహేశ్ అన్నారు.గురువారం రోజున మండలంలోని వాగ్దరి గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహించి అధికారులు దరఖాస్తులను పరిశీలించారు.ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ మాటా ్లడుతూ భూ భారతి చట్టంతో రైతులకు భూ సమస్యల పరిష్కారం లభిస్తుం దని, సాదా బైనమ లావని అసైన్డ్ భూముల పట్టా వారసత్వం సమస్యలు గురించి ఎక్కువ దరఖాస్తులు వస్తున్నాయని తెలిపారు.ఈ నెల 20 వరకు జరిగే భూభారతి రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తహశీల్దార్ తోపాటు మండల రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ మిరాబాయి రెవెన్యూ సిబ్బంది రాజారాం పెద్దులు అగ్రికల్చర్ ఏఈ ఓలు జీపీ సెక్రటరీ గ్రామస్తులు నాయకులు పాల్గొన్నారు.

### మొక్కలు నాటుదాం..

## పర్యావరణాన్ని కాపాడదాం



**గంగారం జూన్ 5 (జనంసాక్షి):** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఈ రోజు గంగారం మండల కేంద్రములో ఫారెస్ట్ రేంజ్ సిబ్బ ంది ఆధ్యర్యంలో రేంజ్ ఆఫీసు నుండి సెంటర్ వరకు మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడడం అంటూ నినాదాలు ఇస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మంగిలాల్ . ఢీఆర్వో లు సతీష్. కర్ణ నాయక్.సెక్షన్ ఆఫీసర్లు బాల .లక్ష్మణ్. వెంకన్న .రాములు. రామదాసు బీట్ ఆఫీసర్ లు అల్లెం లచ్చులు వెంకన్న పాపారావు రాంబాబు.బేస్ క్యాంప్ సిబ్బంది నిఖిల్.ప్రశాంత్ సురేష్ దేవా పాల్గొన్నారు.

# ప్లాస్టిక్‌ను నిషేధించి పర్యావరణ కాపాడండి

- జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాలరావు





**ములుగు ప్రతినిధి, జూన్ 05(జనంసాక్షి):** కుటుంబ సంక్షేమ మరియు మిషన్ డైరెక్టర్ ఎన్ హెచ్ఎం కమిషనర్ హైదరాబాద్ ఆదేశానుసారం, ప్రపంచ పర్యావరణ దినోత్సవ ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ గోపాలరావు ప్రారం భించి సిబ్బందిని దేశించి మాట్లాడుతూ, ప్లాస్టిక్ని నిషేధించి, పర్యావరణ పరిరక్షణకు సమాజంలోని ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పా ్లస్టిక్ కాలుష్యాన్ని నివారించండి అనే థీమ్తోతో పనిచేయాలని, ఉత్సవాలు, పెండ్లిలు జరిగినప్పుడు ప్లాస్టిక్ గ్లాసులను ప్లాస్టిక్ ప్లేట్లను వాడకూడదని వివరించారు. వాహనాలలో రెండు గుడ్డ సంచు లను నిల్వ ఉంచుకోవాలని, మార్కెట్‌కు వెళ్ళిన ప్పుడు కూరగాయలను తీసుకువచ్చేటప్పుడు ఇంటి వద్ద నుండే తీసుకెళ్లిన సంచులను ఉపయోగి ంచాలని తెలిపారు. ఇంటిలోని చెత్తను ప్లాస్టిక్ కవర్లో వేసి చెత్తతో పాటు కుండిలో వేయకూడ దని, అలా వేస్తే ఆ చెత్తతో పాటు ప్లాస్టిక్ సంచుల ను కూడా ఆవులు గేదెలు తిని ప్రాణాలను కోల్పో యే అవకాశాలు ఉన్నాయని వివరించారు. ర్యాలీ తర్వాత డిఎంహెచ్ఓ కార్యాలయం ముందు పర్యా వరణ దినోత్సవ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గోపాలరావు మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ ఆఫీ సర్ డాక్టర్ శ్రీకాంత్, రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నాగన్వేష్, డిపిహెచ్ఎన్ శకుంతల, కోఆర్డినేటర్ భూపాల్ రెడ్డి, ప్రోగ్రాం మానిటరింగ్ సూపర్వైజర్ సురేష్ బాబు, పిహెచ్ఎన్ శోభ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సూపర్వైజర్స్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, డిఎంహెచ్ఓ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు

- విడతలవారీగా అర్హులందరికీ ఇండ్లను కేటాయిస్తాం
- సంక్షేమ పథకాల విషయాల్లో ప్రతిపక్షాలు చిల్లర రాజకీయాలు మానుకోవాలి
- కాంగ్రెస్ పార్టీ మండలశాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు



**మంగపేట జూన్ 05 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిచేందుకు ప్రజాప్రతినిధులు అధికార యంత్రాంగం కలిసి అహర్నిశలు కష్టపడు తున్నారని కాంగ్రెస్ పార్టీ మండలశాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. కాం గ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పొందు పరిచిన విధంగా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాటను తప్పకుండా ఆరు గ్యారెంటీలను ప్రతిష్టాత్మంగా ప్రవేశపెట్టి ఘనత ఒక కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని వారన్నారు. ఇచ్చిన మాట నిలుపు కోవడం కోసం అధికారంలోకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే అర్హులందరికీ ఒక్కక్క పథకా న్ని ప్రజలకు అందజేస్తూ రాష్ట్ర అభివృద్ధి బాటలు వేస్తూ ప్రజలకు ఇచ్చిన మాటను నెరవేర్చే దిశగా అడుగులు వేయడం జరుగుతుందని అలాంటి సందర్భాల్లో ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయ కులు చిల్లర రాజకీయాలు చేయడం సమంజసం కాదని వారన్నారు. మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని ఈ విషయంలో ఎవరు కూడా ఎటువంటి అపోహాలు పెట్టుకోవద్దని, ప్రతిపక్షాల జిమ్మిక్కు మాటలు నమ్మవద్దని వారు అన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హులందరికీ విడుతలవారీగా ఇండ్లను కేటాయిస్తాం అని వార న్నారు. అలాగే మండలంలోని చెరుపల్లి గ్రామ ంలో బుధవారం కొందరు మహిళలు తాము అర్హు లమైనప్పటికీ కూడా తమకు ఇండ్లను కేటా యించలేదని అలాగే ఇండ్లు ఇస్తామని సంతకాలు కూడా తీసుకోవడం జరిగింది తీరా ఇండ్ల పంపి ణీలో తమ పేర్లు రాలేదని వారు ఆరోపించారు. కానీ వారి ఇండ్ల పత్రాల పంపిణీలో కొంత సాంకే తిక సమస్య ఉత్పన్నం కావడం వలన ఇండ్ల పత్రాల విషయంలో జావ్యం జరిగిందని కానీ వారికి కూడా త్వరలోనే ఇండ్ల పత్రాలను అందజేస్తామని వారన్నారు. అసలైన అర్హులకు తప్పకుండా ఇందిరమ్మ ఇళ్లను కేటాయించడం జరుగుతుందని వారు తెలిపారు.

# ప్రతి పేదవాడి కల ..సొంత ఇంటి నిర్మాణం

- మా ప్రభుత్వంతోనే సాధ్యం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్





**దస్తురాబాద్, జూన్ 05(జనంసాక్షి):** మండల కేంద్రంలోని దేవునిగూడెం గ్రామంలో ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణి చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడి కళ స్వంత ఇంటి నిర్మాణం. ఎన్నో సంవత్సరాల నుండి ఇల్లు కట్టుకోవాలనే ఆశతో ఉన్న ప్రతి పేదవాడి కళను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధితో అమలు చేస్తున్నదని అన్నారు.ఇందిరమ్మ,ఇండ్ల నిర్మాణ కార్యక్రమం విస్తృతంగా చేపట్టిన సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ ఇల్లు లేని ప్రతి పేదవాడి ఇంటి కళను సాకారం చేయ డమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు. మొదటి విడతలో ఇల్లు రాని లబి ్ధదారులు నిరాశపడొద్దు, వారికీ రెండో విడతలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని అడగగా నా కోరిక మేరకు ప్రత్యేకంగా ఉట్నూర్ నిధులద్వా రా కేటాయించిన ఇండ్లను కేటాయిస్తా నన్నారు. కార్యక్రమంలో భాగంగా దేవునిగూడెం గ్రామం లో 102 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విశ్వం బర్, పీఏసీఎస్ చైర్మన్ శైలజ రమేష్ రావ్, మం డల అధ్యక్షుడు మల్లేష్, నాయకులు పాల్గొన్నారు.

# రోడ్ల పక్కనే నోర్లు తెరుచుకున్న పాడు బడ్డ బావులు

- పాపయ్యపేటలో ప్రమాదం పొంచి ఉంది
- పూడ్చి వేయాలని జిల్లా కలక్టర్ అదేశాలు జారీ చేసిన పట్టించుకోని అధికారులు
- వెంటనే పూడ్చి వేయాలని కోరుతున్న గ్రామస్తులు





**చెన్నారావుపేట, జూన్ 4 (జనంసాక్షి):** రోడ్ల పక్కనే పాడుబడ్డ వ్యవసాయ బావులు నోర్లు తెరుచుకొని ఉన్నా యి. ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. అంతేకాక ఆ బావుల్లో చెత్తాచెదారం నిండిపోయి దుర్గంధపు నీటితో దుర్వాసన వెదజల్లుతోంది. పాడుబడ్డ బావులను పూడ్చివేయాలని పలుమార్లు గ్రామపంచాయతీ అధికారులకు గ్రామస్తులు విన్నవించుకున్నా తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తే వెంటనే పాడుబడ్డ బావులను పూడ్చి వేయించాలని జిల్లా పంచాయతీ అధికారికి ఆదేశాలు సైతం జారీ చేశారు. జిల్లా పంచాయతీ అధికారి మండల పంచాయతీ అధికారికి, గ్రామ కార్యదర్శికి ఆదేశాలు జారీ చేసినప్పటికి ఇప్పటివరకు పాడుబడ్డ వ్యవసాయ బావులను పూడ్చి వేయించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారనే ఆరోపణలు బాహాటంగా వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే... చెన్నారావుపేట మండలంలోని పాపయ్యపేట గ్రామంలో బీరన్న గుడికి వెళ్లే ప్రధాన రహదారి పక్కన సిసి రోడ్డుకు ఆనుకొని పాడుబడ్డ వ్యవసాయ బావి, అదేవిధంగా గ్రామ శివారులోని గుడ్ షెఫర్డ్ పాఠశాలకు వెళ్లే ప్రధాన రహదారికి అనుకొని మరో పాడుబడ్డ వ్యవసాయ బావి ఉంది. ఈ రెండు పాడుబడ్డ బావుల్లో చెత్తాచెదారం నిండిపోయి దుర్గంధపు నీరు నిలువ ఉండడంతో దుర్వాసన వెదజల్లుతోంది. అంతేకాక రాత్రి వేళల్లో దోమలు విపరీతంగా విజృంభిస్తున్నాయని దీంతో అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ఈ రహదారి గుండా వాహన దారులు, ప్రయాణికులు, విద్యార్థులు నిత్యం ప్రయాణిస్తుంటారు. ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి పాడుబడ్డ వ్యవసాయ బావులకు సంబంధించిన యజమానులకు పాడుబడ్డ వ్యవసాయబావులను పూడ్చి వేయాలని నోటీసులు ఇస్తున్నాడే తప్ప చర్యలు తీసుకోవడంలో మాత్రం నిర్లక్ష్యం చేస్తు న్నాడని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వర్షాకాలంలో పాడు బడ్డ వ్యవసాయ బావులను పూడ్చి వేయకు ంటే ఈగలు, దోమలు, దుర్గంధంతో సహవాసం చేయవలసి వస్తుందని ఆవేదన చెందుతు న్నారు.వెంటనే పాడుబడ్డ వ్యవసాయ బావులను పూడ్చి వేయించాలని కోరుతున్నారు. లేకుంటే గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ముట్టడించి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని గ్రామస్తులు జాటోత్ రమేష్, యాకూబ్, బోడ హనుమ, టేకుల సంతోష్, రాజ్ కుమార్, కోరె ఎల్లయ్య, కుమారస్వామి, మల్లేష్, తదితరులు హెచ్చరిస్తున్నారు.పాడుబడ్డ వ్యవసాయ బావులను పూడ్చి వేయాలి...జాటోతు యాకూబ్, గ్రామస్తుడు.గ్రామంలో ప్రధాన రహదారుల పక్కనే పాడుబడ్డ వ్యవసాయ బావులు ప్రమాద భరితంగా మారాయి. అంతేకాక చెత్తాచెదారంతో నిండిపోయి దుర్గంధం వెదజల్లుతున్నాయి. నిత్యం వాహనదారులు, ప్రయాణికులు, విద్యార్థులు ప్రయాణిస్తుంటారు. ఈ రహదారుల పక్కన పాడుబడ్డ బావులతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని భయమేస్తుంది. గ్రామపంచాయతీ అధికారులకు ఎన్నిమార్లు చెప్పినా తమకు ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. వెంటనే ఈ పాడుబడ్డ వ్యవ సాయ బావులను పూడ్చి వేయించాలి.

# ఐటిడిఏ పాలక మండలి సమావేశం ఏర్పాటు చేయాలి

- గిరిజనుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలి
- బిజెపి రాష్ట్ర గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి సురేందర్



**ఏటూరునాగారం,జూన్ 05(జనంసాక్షి):** ప్రభుత్వం గిరిజన సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఐటీడీఏ పాలకమండలి సమావేశం వెంటనే ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ అన్నారు స్థానిక బిఆర్ ఫంక్షన్ హాల్ లో గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు గండేపల్లి సత్యం ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లా లొ గిరిజనులు అధికంగా ఉన్నారని,జిల్లాలో గిరిజనుల సమస్య లు రోజురోజుకు పెరిగిపోతున్నవి, గిరిజన సంక్షేమ కోసంఏర్పాటు చేసిన ఐటిడిఏ కార్యాలయం ద్వారా గిరిజన సంక్షేమం గిరిజనులకు అందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చెసి 15 నెలల గడిచిన నెటికీ పాలక మండలి సమావేశం ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. ఐటిడిఏ లో సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్ అమలు చేయడం లేదని, 29 శాఖాలో రిజర్వేషన్ అమలు చేయడంలో విఫలం అయ్యారని ఆరోపించారు. పక్క రాష్ట్రం గిరిజన సంక్షేమ కోసం చట్టాలు చేస్తూ అబివృద్ధిలో ముందుకు పోతుంటే మన రాష్ట్రంలో గిరిజన ప్రజలను నిర్లక్ష్యం చేస్తు ప్రభుత్వం గిరిజన ప్రజల మీద సవితి తల్లి ప్రేమ కనబరుస్తుందన్నారు. గిరిజన సంక్షేమం అబివృద్ధి హక్కుల సాధన కోసం బారతీయ జనత పార్టీ నాయకత్వంలో గిరిజన మోర్చ్ ఆధ్వర్యంలో ముందుండి గిరిజన సమస్యలు పరిష్కాంకోసం అవసరమైతే ఉద్యమాలు చేపట్టి సమస్యలను పరిష్క రించుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశం లో బీజేపీ జిల్లా అధ్య క్షులు బలరామ్, కార్యదర్శి రవీంద్రా చారి, జి స్వరూప రాష్ట్ర ఎస్టీ మహిళ మోర్చా అధికార ప్రతినిధి, లక్ష్మి, గంగా, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు విను కొల్లుచక్రవర్తి, ఎల్లయ్య,దుర్గశ్రవణ్, సత్యం,నాయకులు, పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి కాపాడాలి

- ఇంచర్ల ఏకో పార్క్ లో మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్ దివాకరటి.ఎస్.





**ములుగు ప్రతినిధి,జూన్ 05(జనంసాక్షి):** భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణం అందించేందుకు మొక్కలు నాటి, వాటిని పెంచి కాపాడాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అటవి శాఖ ఆధ్వర్యంలో ములుగు మండల కేంద్రంలోని ఇంచర్ల ఏకో పార్క్ లో ఏర్పాటుచేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, డిఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్ తో కలసి మొక్కలు నాటారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని ప్రతి ఒక్కరు చెట్లు నాటాలని అన్నారు. చెట్టు నీడతోపాటు ప్రకృతి సహజమైన ఆక్సిజన్ ను అందిస్తుందని, చెట్టు నీడ వెలకటలేనిదని చెట్లు ప్రగతికి మెట్లని ప్రతి ఒక్కరూ చెట్టు ను నాటి సమాజంలో మార్పు తీసుకురావాలని శుభ కార్యక్రమాల్లో కేకులను కట్ చేసి హంగామా సృష్టించే బదులు మొక్కలు నాడా లని అన్నారు. చెట్లను పెంచడం నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ లో వచ్చే తరం ఆక్సిజన్ పెట్టుకునే స్థాయి కి వస్తుందని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ శంకర్, డిప్యూటీ ఎఫ్ఆర్ఓ శోభన్, ఎఫ్ఎస్ఓ రవీందర్, మమత, ఎఫ్బిఓ లుశ్యామ్‌సుందర్,శ్యామ్‌ప్రసాద్,పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**పరకాల, జూన్ 5 (జనంసాక్షి):** పరకాల నియోజకవర్గంలోని అర్హులైన నిరుపేదలందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు పంపిణీ చేస్తామని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.గురువారం ఆత్మకూరు మండలం అక్కంపేట, పెద్దాపూర్, నీరుకుల్ల గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గుపోసే కార్యక్రమంలో పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పేదల సొంతింటి కల నెరవేరుతుందని, లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తయ్యేలా చూసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఉచిత ఇసుకను పంపిణీ చేస్తామని,ప్రభుత్వ నిబంధన మేరకు సూచించిన విధంగా వివిధ దశలకు ఇంటి నిర్మాణం బిల్లులను చెల్లించడం జరుగుతుందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకోవచ్చని అన్నారు. నియోజకవర్గంలోని అర్హులైన లబ్ధిదారులకు ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వద్దని, ఎవరైనా తీసుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని, పదేళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వడం జరుగుతుందన్నారు.

## శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే: రేవూరి ప్రకాశ్ రెడ్డి



**పరకాల, జూన్ 5 (జనంసాక్షి):** గురువారం ఆత్మకూరు మండలం లింగమడుగు పల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆరె సంక్షేమ సంఘం కమిటీ సభ్యులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం విగ్రహ దాత దూకిరే హంసరావును ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా ఆరే సంక్షేమ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు. అంతకుముందు డీజే, కోలాటాలతో ర్యాలీని నిర్వహించారు.శివాజీ మహారాజ్ తనపాలనలో హిందూ స్వరాజ్యాన్ని స్థాపించి, మరాఠా ప్రజల ఆత్మగౌరవాన్ని పెంపొందించారని అన్నారు.భారతదేశ చరిత్రలో ఒక ఆదర్శవంతమైన పాలకుడిగా,అసమానమైన వ్యూహకర్తగా చిరస్మరణీయుడు అని తెలిపారు.ఛత్రపతి శివాజీ మహారాజ్ భారతదేశ చరిత్రలో గొప్ప రాజులలో ఒకరు అని,ఆయన కేవలం యుద్ధ తంత్రాలలోనే కాకుండా, పరిపాలనా విధానంలో కూడా గొప్ప సంస్కర్త అన్నారు.శివాజీ ప్రజల పాలకుడిగా వ్యవహరించాడు. పరకాల నియోజకవర్గం లో ఆరే సంక్షేమ భవనానికి కృషి చేస్తానని అన్నారు.ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చాడు. వ్యక్తిగత విలాసాలకు దూరంగా ఉంటూ, ప్రజల శ్రేయస్సు కోసమే కృషి చేశారని,సరళమైన, సమర్థవంతమైన పాలన కొనసాగించాడు అన్నారు.

## ప్రతి ఒక్కరు యోగా కార్యక్రమంలో పాల్గొని ఆరోగ్యవంతులు కావాలి

- జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్



**ములుగు,ప్రతినిధి,జూన్ 05(జనంసాక్షి):** ప్రతి ఒక్కరు యోగా కార్యక్రమాలలో పాల్గొని ఆరోగ్యవంతులుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ అన్నారు. ఈ నెల 21న అంతర్జాతీయ యోగాదినోత్సవం పురస్కరించుకొని గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎస్పీ కార్యాలయంలో పోస్టర్ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, యోగా చేయడం వల్ల ప్రతి ఒక్కరు ఆరోగ్యకరంగా ఉండటమే కాకుండా పలు రకాల వ్యాధుల బారిన పడకుండా యోగ దోదపడుతుందని అన్నారు. 25 రోజుల పాటు జరిగే అవగాహన కార్యక్రమాలలో ప్రజలు పాల్గొనడమే కాకుండా పిల్లలు నుండి వృద ల వరకు ప్రతి ఒక్కరూ యోగా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ లీ చంద్ర, డాక్టర్ సంధ్య (జిల్లా ఇన్చార్జ్), యోగ ఇన్స్టక్టర్ శివకృష్ణ, హరిత పాల్గొన్నారు.

## రైతుల సాధికారత కోసం

# వికసిత్ కృషి సంకల్పఅభియాన్



**నడికూడ, జూన్ 5 (జనంసాక్షి) :** హనుమకొండ జిల్లా నడికుడ మండలంలోని రాయపర్తి రైతు వేదికలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం గురువారం రోజున నిర్వహించారు. రాజేంద్రనగర్ నూనె గింజల పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం. సురేష్ మాట్లాడుతూ వరి, మొక్కజొన్న, పత్తి ప్రధాన పంటలపై రైతులకు పలు సూచనలు చేశారు. ప్రధానంగా నూనె గింజలు, పప్పు గింజల ఉత్పత్తిపై రైతుల దృష్టి సారించాలని తెలిపారు. డ్రోన్ టెక్నాలజీ, డ్రోన్ల వినియోగంపై రైతులకు సూచనలు చేశారు. మహిళలు స్వయం సహాయక బృందాలు ఈ అవకాశాన్ని వినియో గించుకోవాలని తెలిపారు. ఆయిల్ పామ్ పంటలపై ఉద్యానవన అధికారిని పి. మధులిక అవగాహన కల్పించారు. మామునూరు కెవికె శాస్త్రవేత్త జే.సాయికిరణ్ మాట్లాడుతూ పశువులకు సంబంధించిన కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు జోరు ప్రశాంత్, జనగాం ప్రదీప్, గ్రామ అభ్యుదయ రైతులు పాల్గొన్నారు. పర్యావరణ దినోత్సవాణ్ణిపునస్కరించుకొని రైతువేదిక ఆవరణంలో శాస్త్రవేత్తలు, రైతులు మొక్కలు నాటారు.

## జనంమెచ్చిన నాయకుడికి

# జన్మదిన శుభాకాంక్షలు



**టేకుమట్ల జూన్ 05 (జనంసాక్షి) :** టేకుమట్ల మండల ప్రజలకు ప్రభుత్వ అధికారులకు వారధిగా ప్రజా సేవకు అంకితమైన నాయకుడు ప్రజలకు యువతీ యువకులకు విద్యార్థులకు ప్రజా సంఘాల నాయకు లకు మిత్రులకు శ్రేయోభిలాషులకు ఇలా చెప్పుకు ంటూ పోతే ఎవ్వరికి ఎలాంటి కష్టాలు వచ్చిన నేను న్నానని కష్టాలు వచ్చిన వాళ్ళ తరఫున ముందుకు వచ్చి ప్రతి సమస్యను పరిష్కరించటంలో ఆయనకు ఎవరు సాటి లేరు ఎవ్వరు మంచి మనసుతో ప్రేమ గౌరవం ఆప్యాయత అనురా గాలతో నిండు మనసుతో ఇతరుల పట్ల ఎల్లా కాలం ప్రేమను పంచుతు ఒక గొప్ప మానవతావాదిగా నిజమైన మంచి మనస్తత్వం కలిగిన ప్రజా నాయకుడిగా ప్రజలే ఆయనను నాయకుడిగా ఎన్నుకున్నారు ఆయన పేరు వింటేనే ఒక ధైర్యం అతను అంటే ఒక నమ్మకం అతను అంటే ఒక పవర్ ఆయనంటే ఒక నిదర్శనం ఆయన గురించి వివరించి చెప్పాలంటే ఈ సమాజంలో ఆయనను ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అలాంటి గొప్ప నాయకుడు టేకుమట్ల బిఆర్ఎస్ పార్టీ మండల కార్మిక శాఖ అధ్యక్షులు అన్నయ్య నేరెళ్ల రామకృష్ణగౌడ్ యంగ్ డైనమిక్ లీడర్ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు ఇలాంటి పుట్టినరోజులు మీరు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ధన్యవాదాలు తెలుపుతున్నామని వారు తెలియజేశారు.

## పంటకు సిద్ధమవుతున్న పంట పొలాలు

**వినతి జూన్ 5 (జనంసాక్షి ) :** జైనథ్ మండలంలోని వివిధ గ్రామాలలో పంటకు సిద్ధమవుతున్నాయి సమయానికి వర్షం కురుస్తున్న దని సమయానికి విత్తనాలు నాడుకోవడంతో పంట దిగుబడి ఎక్కువగా వస్తుందని వ్యవసాయ దారులు పేర్కొంటారు ఈ సీజన్లో వర్షాకాలం సజావుగా ఉంది అని సరైన సమయంలో పంట వేసుకోవడంతో ఎక్కువ దిగుబడి వస్తుందని వ్యవసా యదారులు దున్నుకోవడం తోను పంట ఎత్తుకోవడానికి సిద్ధం చేసుకు ంటున్నాను రైతులు చెబుతున్నారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

• తొర్రూరు తహసిల్దార్ గడీల శ్రీనివాస్






**తొర్రూరు ,జూన్ 05 (జనంసాక్షి) :** భూ సమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని తొర్రూరు తహసిల్దార్ గడీల శ్రీనివాస్ అన్నారు. గురువారం రెవెన్యూ సదస్సులలో భాగంగా అమ్మాపురం కర్కాల గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ గడీల శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలో రెండు టీములుగా ఏర్పాటయ్యి డిప్యూటీ తహసిల్దార్ కర్కాల గ్రామంలో తహసిల్దార్ టీం అమ్మపురం గ్రామంలో రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజల నుండి భూ సమస్యలు ఉన్నవారి వినతులను స్వీకరించడం జరిగిందని అన్నారు. ఎన్నో సంవత్సరాల నుండి నుండి పేరుకుపోయిన భూ సమస్యలు పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టం చేపట్టిందని భూ సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరు ఈ రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కరించుకోవాలని అన్నారు. రెవెన్యూ సదస్సు నిర్వహించిన రోజు భూ సమస్యలు ఉండి అందుబాటులో లేనివారు గ్రామపంచాయతీలో కానీ తహసిల్దార్ కార్యాలయంలో కానీ మీ వినతులను అందజేయవచ్చని అన్నారు. ఈ రెవెన్యూ సదస్సులలో డిప్యూటీ తహసిల్దార్ నరసయ్య, ఆర్ఐ నజీముద్దీన్, రెవెన్యూ కార్యాలయ సబార్డినేట్ దూగుంట్ల శ్రీనివాసరావు, నర్మద, వనిత, జ్యోతి, సుధాకర్, రమేష్, పాల్గొన్నారు.

## ఐఐటి జేఈఈ మెంటార్షిప్ వెబ్ కౌన్సిలింగ్

# సేవలను సద్వినియోగం చేసుకోండి

• సైంటిస్ట్ మోహన్ నాయక్

**మహబూబాబాద్ ప్రతినిధి, జూన్ 5 (జనంసాక్షి):** ఎన్ఎఫ్హెచ్సి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత ఐఐటి జేఈఈ 2025 మార్గదర్శక వెబ్ కౌన్సిలింగ్ సేవలు ప్రారంభం పూర్వ ఐఐటి నిట్ విద్యార్థులచే ఉచిత కౌన్సిలింగ్ ఇండస్ట్రీ అనుభవజ్నులచే గైడెన్స్ రిజిస్ట్రేషన్ కొరకు వాట్సాప్ నంబర్ 78927 82387 జోసా వెబ్ ఛాయిస్ ఫిల్లింగ్ ప్రారంభం 3 జూన్ 2025 గ్రామీణ సామాజికంగా వెనుకబడిన ప్రతిభావంతులైన విద్యార్థులకు విద్యా దిశగా మార్గనిర్దేశనం చేయడమే లక్ష్యంగా ఎన్ఎఫ్హెచ్సి ఫౌండేషన్ ఇండియా సంస్థ జేఈఈ 2025 అర్హత పొందిన విద్యార్థుల కోసం ఉచిత మెంటార్షిప్ వెబ్ కౌన్సిలింగ్ సేవలు అందించబోతున్నమని ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శాస్త్రవేత్త మోహన్ వరంగల్ నిట్ పూర్వ విద్యార్థి తెలిపారు ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఐఐటి నిట్ పూర్వ విద్యార్థులచే వ్యక్తిగత మెంటార్షిప్ పరిశ్రమ అనుభవజ్ఞులచే కెరీర్ మార్గదర్శకత్వం వెబ్ కౌన్సిలింగ్ కోర్సు ఎంపిక, జోసా ఆప్షన్ల ఎంపికపై సహాయం పూర్తిగా ఉచితంగా అందించబడుతుంది జోసా ఆప్షన్ ఎంపిక ప్రక్రియ 3 జూన్ 2025 నుండి ప్రారంభమైంది. విద్యార్థులు ముందుగానే నమోదు చేసుకొని తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు ఈ కార్యక్రమంలో మెంటార్లుగా పాల్గొంటున్నవారు జయకృష్ణ ఐఐటి రోపార్ నరేష్ నిట్ దుర్గాపూర్ శరత్ పవన్ ఐఐటి బొంబాయి పవన్ కళ్యాణ్ ఐఐటి




వారణాసి విజేందర్-ఐఐటి హైదరాబాద్ తదితరులు నమోదు కొరకు వాట్సాప్ నెంబరు: 78927 82387 ఇంకా సమాచారం కోసం ఈ నెంబర్లను సంప్రదించగలరు 95737 76171, 81793 44090, 63038 29113 మిషన్ విద్యా విజ్ఞానం నినాదంతో ఈ కార్యక్రమం విద్యార్థులలో విజ్ఞానాభివృద్ధి ఉత్తమ భవిష్యత్తు నిర్మాణానికి సహకరించనున్నదని వారు తెలిపారు

# ఇందిరమ్మ ఇళ్లతో పేదింటి కల సాకరమైంది

• చెన్నారావుపేట మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి



**చెన్నారావుపేట, జూన్ 4(జనంసాక్షి):** ఇందిరమ్మ ఇళ్లతో పేదింటి కళ సాకాంమవుతుందని కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి అన్నారు. మండలంలోని జల్లి గ్రామ మాజీ సర్పంచ్ జరుపుల మారి-బిక్షంల కుటుం బానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా గురువారం ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసి భూమి పూజ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి పేద వాడి కళ నెరవే ర్చాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిలు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. అర్హులైన ప్రతి పేద వాడికి ఇల్లు తప్పకుండా 4 విడతల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం చేపడుతుందని అన్నారు. అలాగే అంబాల స్వరూప, జరుపుల బాలు, బోడ కిషన్లకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ కాపీలను అందించారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ నాయకులు తొగరు చెన్నారెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బాదావత్ బాలు నాయక్, సీనియర్ నాయకులు అంబాల రవి, అమీనాబాద్ సొసైటీ డైరెక్టర్ కొమ్మాలు, గంధం బాలరాజు, జక్క వెంకన్న, యాకుబ్ పాషా, అంబాల రంజిత్ కూమార్, బోడ విజేందర్, మెండె విజేందర్ పాల్గొన్నారు.

## బాలపురస్కార్ అవార్డుకు

# దరఖాస్తుల ఆహ్వానం



**మహబూబాబాద్ ప్రతినిధి (జనం సాక్షి):** ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవా ర్డులు 2025 ఎంపికకు దరఖా స్తులు చేసుకునే ందుకు జూలై 31వ తేది వరుకు గడువు ఉంద ని జిల్లా సంక్షేమ అధికారి ధనమ్మ ఒక ప్రకట నలో తెలిపారు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల బాలికలకు ప్రధాన మ ంత్రి రాష్ట్రీయ అందిస్తున్నట్లు పేర్కొ న్నారు. 5 18 సంవత్సరాల లోపు పిల్ ్లలు అర్హులని తెలిపారు నూతన సృజనాత్మక ఆవిష్కరణలు పర్యావరణం సామాజిక సేవ క్రీడలు కళలు సాంస్కృతిక కళలు వాటిలో ప్రా వీణ్యం ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హులై న వారు గడువులోపు చేసుకోవాలని కోరారు.

### ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల దుర్వినియోగంపై

# మంత్రి స్పందించక పోవడానికి కారణం ఏమిటి

- నిర్మాణాలు చేపడుతున్న డ్రైనేజి లో నీళ్లకు దారేది
- దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి రామరాజు నేత

**ఏటూరునాగారం,జూన్ 05(జనంసాక్షి):** ములుగు బిజెపి జిల్లా కార్యాలయం లో దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి రామరాజు నేత మాట్లాడుతూ దళిత వాడ లకు రోడ్ల డ్రైనేజి లు లేక పోవడం వలన ఎస్సి సబ్ ప్లాన్ ద్వారా 5 కోట్ల 86లక్షలతో నిధులతో నిర్మాణం చేస్తున్నా డ్రైనేజి నుండి వచ్చే నీళ్లకు దారేది అన్నారు. ఏటూరునాగారం, కన్నాయిగూడెం మండలలో సీసీ రోడ్ల పోసి క్యూరింగ్ లేకుండా రోడ్ల మధ్యలో కరెంట్ పోల్స్ ఉండగానే పంచాయితీ రాజ్ డిప్యూటీ ఇంజనీర్, మంత్రి అనుచరులైన అశోక్ రెడ్డి వాళ్ళ ఇష్టం వచ్చినట్టు పోసి నిధులు దుర్వినియోగం చేస్తున్నారని, ఎవ్వరైన మాట్లాడితే బెదిరిస్తున్నారని అన్నారు. ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ వర్గాలకు రాజ్యాధి కారమే లక్ష్యంగా 20సంత్సరాలు పోరాటం చేసిన నాయకురాలుగా, నాటి తెలుగుదేశం నుండి నేటి అధికార కాంగ్రెస్ పార్టీలో 30 సంత్సరాలు ప్రజల సమస్యలపై ప్రతి పక్షంలో గళం ఎత్తి మాట్లాడిన నాయకురాలుగా, 5కోట్ల 86 లక్షల ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దుర్వినియోగం చేస్తున్నా మైదాన ప్రాంత నాయకురాలుగా, నాటి ఎమ్మెల్యేగా నేటి మంత్రిగా ఏజెన్సీ ప్రాంతాలలో నిధులు దుర్వినియోగం అవుతున్నా పట్టించు కోకపోవడానికి ప్రధాన కారణం ఏమిటో చెప్పాలని అన్నారు. అదేవిదంగా ఏటూరునాగారం గ్రామ పంచాయితీ పరిధిలో మానసపల్లి లో డ్రైనేజి కాలువలు తియ్యడం మంచిదే కానీ నీళ్లు పోవడానికి దారి లేకపోవడం వలన వర్షా కాలంలో నీళ్లు స్టోరేజి అయితే సీజనల్ వ్యాధులు వచ్చి ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అయ్యే అవకాశం ఉన్నది. కానీ ప్లాన్ ప్రణాళిక లేకుండా నిధుల దుర్వినియోగం చేయ్యడం కోసమే ఇష్టం వచ్చినట్లు రోడ్లు డ్రైనేజి కాలువలు పోస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా మేధావులు ఆలోచించండి, అర్థం చేసుకొని ఇంత అవినీతి అక్రమాలు చేస్తున్నా పట్టించు కోకుంటే భవిష్యత్ లో ఏటూరు నాగారం గ్రామపంచాయితీ ప్రజలు సీజనల్ వ్యాధుల భారిన పడే అవకాశం ఉన్నదని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు పంచాయితీరాజ్ అధికారులు చేస్తున్న నిధుల దుర్వి



నియోగం పైన పంచాయితీ రాజ్ శాఖ మంత్రి చర్యలు తీసుకో వాలని, తీసుకోకుంటే ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా మంజూరైన 5కోట్ల 86లక్షల నిధుల దుర్వినియోగానికి మంత్రి కారణం అని బిజెపి దళిత మోర్చా రాష్ట్ర ప్రతినిధి జాడి రామరాజు నేత అన్నారు.

# రిపోర్టర్ భూక్య సునీల్ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన నాయకులు

**- రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య**

**-జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**ములుగు ప్రతినిధి,జూన్ 05(జనంసాక్షి):** ములుగు మండలం పత్తిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని కోడిశాల కుంట గ్రామానికి చెందిన సాక్షి రిపోర్టర్ భూక్య సునీల్ అనారోగ్య కారణంగా మరణించగా వారి నివాసంలో సునీల్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన రాష్ట్ర మంత్రి సీతక్క తనయుడు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, జిల్లా నాయకులు పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి పలికారు. వారి కుటుంబానికి మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పి 25000 రూపాయలు ఆర్థిక సాయం చేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, ములుగు మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా, యూత్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు మారం సుమన్ రెడ్డి, ములుగు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతనిప్పుల భిక్షపతి, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్, బీసీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి గంద్రత్



జయాకర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అహ్మద్ పాషా మహమ్మద్, మైనారిటీ సెల్ జిల్లా నాయకులు రియాజ్ మీర్జా, ఎస్టి సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు పోరిక భద్రూ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బోడ రఘు, మండల బీసీ సెల్ అధ్యక్షుడు ఓంప్రకష్, ములుగు మండల యూత్ ఉపాధ్యక్షుడు కాసర్ల రాజు, నాయకులు కుమార్ యాదవ్, యూత్ నాయకులు గూడెపు రాకేష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు ధరావత్ సారయ్య, గ్రామ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కారం రాజేందర్, జిల్లా నాయకులు, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**-శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎం.శ్రీనివాస్**

**నస్పూర్, జూన్ 5, (జనంసాక్షి):** పర్యావరణాన్ని పరిరక్షించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎం.శ్రీనివాస్ అన్నారు.గురువారం శ్రీరాంపూర్ ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పర్యావరణ ప్రతిజ్ఞ చేయడం,సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం సందేశాన్ని ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ ఎం.శ్రీనివాస్ మాట్లాడారు.పర్యావరణ పరిరక్షణతోనే సకల ప్రాణుల మనుగడ అని తెలిపారు.పర్యావరణ పరిస్థితి పైన మానవజాతి మునగడ ఆధారపడి ఉందని,కాబట్టి ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించడానికి ముందుకు రావాలని పిలుపు నిచ్చారు.జీవకోటి ప్రాణాధారమైన ఆక్సిజన్,పర్యావరణాన్ని మనం ఎంత కాపాడితే అంత మనకు లభిస్తుందని ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ గుర్తు చేశారు.ప్రతి సంవత్సరం పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా ఒక స్లోగన్ తీసుకోవడం జరుగుతుందని,ఈ సంవత్సరం పర్యావరణ పరిరక్షణ దినోత్సవం స్లోగన్ "ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని అరికడదాం" అని తెలిపారు. పర్యావరణాన్ని రక్షించడానికి శ్రీరాంపూర్ ఏరియాలో అనేక మొక్కలు నాటడం,వాటి సంరక్షణకు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.అనంతరం వ్యాసరచన,పెయింటింగ్ పోటీలలో గెలుపొందిన ఉద్యోగులకు బహుమతులను ప్రధానం చేయడం జరిగింది.ఏక్ పెడ్ మా కే నామ్ లో భాగంగా ఏరియా లో సుమారు 500 మొక్కలను నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా అధికారుల సంఘం ఏరియా ఉపాధ్యక్షుడు కిరణ్ కుమార్,శ్రీరాంపూర్ ఉపరితల గని ప్రాజెక్టు ఆఫీసర్ టి.శ్రీనివాస్, ఏజీఎం ఫైనాన్స్ బీభత్స,డిజిఎం పర్సనల్ అరవిందరావు,సివిల్ డిజిఎం ఆనంద్ కుమార్, లా డిజిఎం శిరీష రెడ్డి, పర్చేజ్ అధికారి చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ ఎ.రాజేశ్వర్,స్ట్రాట కంట్రోల్ అధికా రి అమర్నాథ్ రెడ్డి,ఎస్టేట్స్ అధికారి వరలక్ష్మి, ఎన్విరా న్మెంట్ ఆఫీసర్ హనుమాన్ గౌడ్,ఐ



టీ ప్రోగ్రామర్ శ్రీనివాస్,జిఎం చర్చల కమిటీ సభ్యుడు రాంచందర్,కార్యాలయ సిబ్బంది,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



**వరంగల్ ప్రతినిధి, జూన్ 5(జనంసాక్షి):** పర్యావరణ పరిరక్షణ బాధ్యత అందరిపై ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని. గురువారం వరంగల్ జిల్లా సంగె మండలం గవిచర్ల లో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, మహిళలు, రైతులు, ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు.పర్యావరణ దినోత్సవం" సందర్భంగా రైతు వేదిక నుండి పల్లె ప్రకృతి వనం వరకు నిర్వహించిన ర్యాలీను కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించి, గ్రామస్తుల్లో పర్యావరణ పరిరక్షణకు పాటించాల్సిన నియమాల గురించి సూచించారు. అనంతరం మొక్కలు నాటారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగంతో జలకాలుష్యం ఏర్పడి పర్యావరణం దెబ్బతింటుందన్నారు. ప్రకృతిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అం దరిపై ఉందన్నారు. కాలుష్య నివారణకు ప్లాస్టిక్ నిషేధం పాటించాలని సూచించారు. అలాగే ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలను నాటి పెంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ కౌసల్యాదేవి, ఎంపిడిఓ రవీందర్, ఏపీఎం కిషన్, మహిళలు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### ముల్కనూర్‌లో శ్రీ అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

**భీమదేవరపల్లి జూన్ 05 (జనంసాక్షి):** మండలంలోని ముల్కనూర్ గ్రామంలో గురు వారం ఘనంగా నిర్వహించబడిన శ్రీ విశ్వేశ్వర సహిత అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహో త్సవానికి హుస్నాబాద్ నియోజ కవర్గ మాజీ శాసనసభ్యులు అలి గిరెడ్డిప్రవీణ్ రెడ్డి గారు హాజం య్యారు. ఈ సందర్భంగా ఆయన అయ్యప్ప స్వామి విగ్ర హానికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శనం చేసుకున్నారు. అనంతరం ఆలయ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ మరియు సభ్యులు ఆయనకు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి "అయ్యప్ప స్వామి ఆశీస్సులతో రైతులందరూ పాడి పంటలతో అభివృద్ధి చెందాలని, ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తున్నాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముల్కనూర్ గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో మహోత్సవాన్ని విజయవంతం చేశారు.



### గూడూరు ఫారెస్ట్ అధికారుల అత్యుత్సాహం

- పాడు రైతుల పై ఫారెస్ట్ అధికారుల దాడులు





**మహబూబాబాద్ ప్రతినిధి, జూన్ 5 (జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం బొల్లేపల్లి గ్రామంలో పోడు రైతులకు ఫారెస్ట్ అధికారులమధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది ఫారెస్ట్ అధికారుల కాళ్లపై పడి పొడుభూముల జోలికి రావొద్దంటు వేడుకున్న పోడు రైతులుమా భూములను సాగు చేసుకోనివ్వండి అంటూన్న పోడు రైతులున్నవించిన పట్టించుకోని ఫారెస్ట్ అధికారులుగత పది సంవత్సరాలుగా మేము సాగు చేసుకుంటున్నా కూడా ఫారెస్ట్ అధికారులు మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సర్వేలు నిర్వహించి పట్టా పాస్ బుక్కులు పంపిణీ చేశారని అయినా కూడా మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్ర ప్రభుత్వం మాకు ఆదుకోవాలని పలువురు రైతులు వేడుకుంటున్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు పెంచాలి

• డీఈవో రామరావ్



**నిర్మల్ బ్యూరో, జూన్ 05,(జనంసాక్షి ) :**పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు మొక్కలు నాటలని నిర్మల్ జిల్లా విద్యాశాఖధికారి వి. రామారావ్ పిలుపునిచ్చారు. పర్యావరణ దినోత్సవ సందర్భంగా గురువారం కడ్తాల్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాకాధికారి పర మేశ్వర్ తో కలిసి మొక్కలు నాటారు. ఈసందర్భంగా అయన మాటాడు తూ మొక్కలు నాటడాన్ని సామాజిక బాధ్యతగా తీసుకోవాలని, పర్యావరణ సమతుల్యాన్ని కాపడాల్సిన బాధ్యత ప్రతీ పౌరుడిపై ఉందన్నారు. రాబోయే రోజుల్లో ఆక్సీజన్ మాస్కులు ధరించుకోవాల్సిన పరిస్థితి నెలకొంటుందని అన్నారు. బావితరాల కొరకు ప్రతీ ఇంటీ ముందర, గుడి, బడి ముందర మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు ప్రవీణ్ కుమార్,లింబాద్రి, పాఠశాల ఉపాధ్యా యులు కమలాకర్, వద్యాల గణేష్, ప్రేమలత, పాల్గొన్నారు.

## పేద ప్రజల కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం



**నెరడిగొండ జూన్5(జనంసాక్షి):** పేదల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం అని బోథ్ నియోజకవర్గం ఇన్చార్జి ఆడే గజేందర్ అన్నారు.గురువారం రోజున మండలంలోని వడూర్,కుంటాల గ్రామంలో రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోథ్ నియోజకవర్గ ఇన్చార్జి ఆడే గజేందర్ పాల్గొని ఇందిరమ్మ ఇండ్ల పనులను ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గూడు లేని పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇచ్చి వారి కలను సహకారం చేయ డమే ప్రభుత్వ లక్ష్యమని బడుగు బలహీన వర్గాలను అందరిని ప్రభుత్వ అదుకుంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ ఆడే వసంత్ రావు యువ నాయకులు బద్దం పోతారెడ్డి రాజు రెడ్డి కార్యకర్తలు పార్టీ శ్రేణులు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## నూతన వధువులను ఆశీర్వదించిన మజీ జడ్పీటిసి



**పర్వతగిరి జూన్ 5 (జనంసాక్షి ) :** పర్వతగిరి సహకార సంఘం ఫంక్షన్ హాల్ లో జరిగిన సింగారపు రమేష్ సొదరి వివాహ మహొత్సవం లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన పర్వతగిరి మండల మజీ జడ్పీటీసీ సభ్యులు మేడిశెట్టి రాములు. వీరివెంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు వంగాలరవీందర్, నరెడ్ల సంతోష్, బానోత్ భాస్కర్,మహ్మద్ సర్వర్, టిఆర్ఎస్.నాయకులు గోనెసంపత్ చింతల శ్రీనివాస్. ఉపాధ్యాయులు అక్కల రమేష్ పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

•జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి రాథోడ్



**మహబూబాబాద్ ప్రతినిధి, జూన్ 5 (జనంసాక్షి):** గురువారం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరి ంటెండెంట్ డా క్టర్. శ్రీనివాస్ రావు అధ్యక్షతన మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో జిల్లా వైద్యారోగ్య శాఖ అందుతున్న సేవ ల పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భ ంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నవజాత శిశువుల సంరక్షణ (ఎస్ఎన్సియూ) డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటె ్వన్షన్ సెంటర్ (డిఇఐసి) అసంక్రమిత వ్యాధులు బిపి షుగర్ నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ టీ. హబ్ డయాగ్న స్టిక్స్ సెంటర్ తీవ్రమైన అనారోగ్యముతో బాధపడుతున్న వ్యక్తులకు పల్లటివ్ కేర్ అనేది ప్రత్యేకమైన వైద్య సంరక్షణ సేవలు జిల్లాలో ప్రజలకు అందేలాగా డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్స్ సేవలల్లో మానసికంగా బాధపడు తున్న వారికి చెవులు సరిగా వినబడని వారికి ఫిజియో థెరపీ ఈ సేవలన్నీ జిజిహెచ్ లో రిఫర్ అయిన కేసులు అన్నింటిని కూడా సేవలు అందించే లాగా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా టీ హబ్ డయాగ్నస్టిక్ సెంట ర్ ద్వారా వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి వచ్చిన శాంపుల్స్ రిజల్ట్స్ ని త్వరగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపించాలని నవజాత శిశువులకు సంరక్షణ చర్యలు చేపట్టాలని, తీవ్రమైన అనారోగ్యంతో వచ్చిన పుట్టిన దగ్గరి నుంచి 28 రోజుల పిల్లలందరికీ ఆరోగ్య సేవలు అందించాలని రాష్ట్రీయ బాల స్వస్త్ (ఆర్.బి.ఎస్.కే) కార్యక్రమంలో అంగన్వాడి స్కూల్ పిల్లలకు ప్రైమరీ స్కూల్ హై స్కూల్లో ఉన్న పిల్లలకు కంటికి సంబంధించిన వ్యాధులైన, వినికిడి లోపం ఉన్న మానసికంగా బాధపడుతున్న వారికి డైక్ సెంటర్ ద్వారా సేవలందించబడునని ప్రజలకు, ఆరోగ్య కార్య కర్తల ద్వారాఅవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అదే విధంగా పాలియేటివ్ కేర్లో భాగంగా అనారో గ్యంతో బాధపడుతున్న పేషెంట్స్కి ఇంటి దగ్గరికి వాహనం ద్వారా వచ్చి డాక్టర్లతో పరీక్షలు చేసి ఉచిత చికిత్స అందించబడునని పేర్కొనడం జరిగిందిరానున్న వర్షా కాలంలో కీటక జనీత వ్యాధులైన చికెన్ గునియా మలేరియా డెంగు వ్యాధులు సంభవించకుండా డ్రై డే ఫ్రైడే విధానాన్ని ప్రజలు అలవర్చుకునేలా క్షేత్ర స్థాయి సిబ్బంది అవగాహన కల్పించాలని జనరల్ హాస్పిటల్లో ఉన్న కౌన్సిలర్స్ ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్స్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రావు ఆర్ఎంఓ డాక్టర్ జగదీశ్వర్ డాక్టర్ ఆయుష బేగం పిరియాటిక్స్ హెచ్ ఓ డి,ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ సారంగం డాక్టర్ లక్ష్మీనారాయణ డాక్టర్ నాగేశ్వరరావు కె వి రాజు హెల్త్ ఎడ్యుకేటర్ సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ సిసి అనిల్ డిఈ ఐ మేనేజర్ విగ్నేష్ టి హబ్ మేనేజర్ అనురాధ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు బొడ్రాయి దేవతామూర్తులకు 'జలాధివాసం'

•మంగళవాయిద్యాల నడుమ ఊరి పోలిమేరల్లో గ్రామశక్తి బంధనం నిర్వహించిన సిద్ధాంతులు



**మంగపేట జూన్ 05 (జనంసాక్షి):** మండలంలోని చెరుపల్లి కొత్తపేట గ్రామా లలో నిర్వహించేటువంటి నాభిశీల బొ డాయి ప్రతిష్టాపన ఉత్సవాలు గురు వారం ప్రారంభం కాగా నేడు గ్రామంలో ప్రతిష్టించే బొడ్రాయి, గ్రామదేవత మూ ర్తుల విగ్రహాలకు జలాధివాసం నిర్వహి ంచడం జరుగుతుందని బొడ్రాయి ప్రతి ష్టాపనాచార్యులు చిట్టోజు రామాచారి, గాదె నరేష్ ఆచార్యులు తెలిపారు. గురువారం ఉదయం నుండి గ్రామ ంలోనీ ఆలయాల్లో, మంగళ తోరణాల ంకరణ పచ్చని పందిర్లు వేయుట గ్రామ దేవతలకు ఆహ్వానము పలుకుట అలాగే గ్రామ పోలి మేరలలో తోరణాలు కట్టుట నిర్వహించారు. అన ంతరం రాత్రి సమయంలో ఊరి పొలిమేరలలో బైండ్ల వారిచే ఊరి సరిహద్దులు ఎవరు దాటకుండా గ్రామ శక్తి బంధనం వేయడం జరిగిందని వారు తెలిపారు. అలాగే ఈ రోజు శుక్రవారం ఉదయం 6 గంటల నుండి విఘ్నేశ్వర పూజ, పుణ్య హవచనం, అంకు రార్పణ, ఆచార్య బ్రహ్మ రుద్విక్, ధీక్షాదారణ పంచగవ్యప్రాశన, గోపూజ, యాగశాల ప్రవేశం, యాగశాలస్థంభ ద్వార పూజలు, అఖండ ధీపస్థాపన, వాస్తు పూజ, వాస్తు హెూమ, పర్మగ్నికరణ రుత్విక్ అనుష్టానము, ప్రధాన కళశ స్థాపన, సర్వతో భధ్ర మండళ, వాస్తునవగ్రహ, యోగిని, క్షేత్రపా క్షేత్రపాలక లక మండప ఆరాధనలు, అగ్ని మదనం, అగ్ని ప్రతిష్ఠాపన, లక్ష్మి గణపతి హెూమాలు, నవగ్రహ హెూమాలు, జలాదివాసం, ప్రదోషకాలాశ్చన మహా నివేదన నీరాజనం మహా మంత్ర పుష్పములు తీర్ధ ప్రసాద వితరణ కార్య క్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## నిర్మల్ బల్దియాలో ఏసిబి దాడులు



**05,(జనంసాక్షి,) :** నిర్మల్ మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఏసిబి అధి కారులు ఆకస్మికంగా దాడులు నిర్వహి ంచారు. మున్సి పల్ రెవిన్యూ ఇన్సిపేక్టర్గా పనిచేస్తున్న గైక్వాడ్ సంతోష్ కుమార్ తో పాటు ఔట్ సోర్సింగ్ ఉద్యోగి మహమ్మద్ సోహె బ్ ను 6000రూపాయలు లంచం తీసుకుంటుండగా రెడ్ హైండ్ గా ఏసిబి అధికారులు పట్టుకున్నారు .పట్టాణానికి చెంది న ఒక వ్యక్తి తన ఇంటి నిర్మాణం పూర్తి చేసుకొని ఇంటినం, అస స్మెంట్ కొరకు కార్యాలయం చుట్టూ తిరిగి తిరిగి అలిసి పోయి రెవిన్యూ అధికారి 6000 రూపా యలు లంచం ఇస్తేనే అసిస్మెంట్ చేస్తామని ఇబ్బంది పెట్టడంతో చేసేదేమిలేక ప్రణాళిక ప్రకారం ఏసిబి అధికారులను ఆశ్రయించి తనగోడును వివరించారు. దీంతో ఏసిబి అధికారులు గురువారం సాయంత్రం మున్సిపల్ కార్యా లయంలో బాధితుడు రెవిన్యూ అధికారికి డబ్బులు ఇస్తుండగా రెడ్ హైండ్గా పట్టు కొని విచారిస్తున్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



**నెరడిగొండ జూన్5( (జనంసాక్షి):** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు.గురువారం ప్రపంచ పర్యావరణం దినోత్సవం సందర్భంగా మండలంలోని బుద్దికొండ-తేజాపూర్ గ్రామ శబరిమాత ఆశ్రమం నందు ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వ ర్యంలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి భూతాపంను తగ్గించి ప్రకృ తిని రక్షించుకునేందుకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్ర మంలో నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ

• **ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్.దిలీప్ కుమార్ నాయక్**




**భూపాలపల్లి, జూన్ 5 (జనంసాక్షి):** పర్యావరణంతోనే మానవ మనుగడ ముడిపడి ఉందని, పర్యావరణాన్ని మనం కాపాడితే అది మనల్ని కాపాడుతుందని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్.దిలీప్ కుమార్ నాయక్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి అనంతరం మొక్కలు నాటారు. ముఖ్య అతిదిగా పాల్గొన్న జడ్జి మాట్లాడుతూ కాలుష్య కారకాలైన పరిశ్రమల వ్యర్థాలు, ట్రాన్స్ఫర్టేషన్ అడవుల నరికివేతపై ద్రుష్టి సారించాలన్నారు. ప్లాస్టిక్ వాడకం తగ్గించాలన్నారు. సాలిడ్ వేస్ట్ మానేజ్మెంట్ సరిగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి.శ్రావణ్ రావు , స్పెషల్ పి.పి విష్ణు వర్ధన్ రావు ,అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఇందారపు శివకుమార్ , లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ కంప అక్షయ ,జి.ప్రియాంక న్యాయవాదులు మంగళపల్లి రాజ్ కుమార్ , సంగేమ్ రవీందర్ , రజినీకాంత్ , భూపాలపల్లి ఎస్.ఐ.రమేష్ ,కోర్టు సిబ్బంది, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజనులగానే పుట్టాం మేము ఎస్టీలమే

**ప్రజల అభిమానం ఓర్వలేక తప్పుడు ఆరోపణలు**

**మాజీ సర్పంచ్ సునీత, దేవానంద్ కుటుంబ సభ్యులు**



**సారంగాపూర్ మే 5(జనం సాక్షి) :** మేము లంబాడ జాతికి (ఎస్టీ)చెందిన వారిమని, మా కుటుంబం పై ఇచ్చోడ పట్టణ ప్రజలు చూపుతున ప్రేమ, అభిమానం ఓర్వ లేక కొందరు తాము గిరిజనులం కాదంటూ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని ఇచ్చోడ మేజర్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ లు చౌహాన్ సునీత, ప్రమీల, మాజీ ఎంపిటిసి చౌహాన్ దేవానంద్ అన్నారు. గురువారం ఇచ్చోడలోని వారి నివాసంలో వారు విలేకరులతో మాట్లాడారు. తాము తాతలు, ముత్తాతల కాలం నుంచి ఎస్టీలుగా ఉన్నామన్నారు. ఎన్నికలు వస్తున్న పుడు మాత్రమే కొందరు తమ కుటుంబం ఎస్టీ లు కాదని అంటున్నారని వారు తెలిపారు. జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఉత్తర్వులను తాము స్వీకరిస్తున్నామని, తమకు ముప్పై రోజుల గడువు ఇచ్చారని, గడువు లోపు అన్ని ఆధారాలు సమర్పించి ఎస్టీలుగా నిరూపించుకుంటామని వారు పేర్కొన్నారు. రాజకీయంగా తమ కుటుంబాన్ని ఎదుర్కొనే సత్తా లేక, ఎన్నికల సమయంలో జిల్లా ఉన్నత అధికారులపై ఒత్తిడి తెస్తూ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని వారు చెప్పారు. గతంలో కూడా ఎన్నోసార్లు తమపై లేని పని ఆరోపణ చేస్తూ, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారని వారు తెలిపారు. వీటిపై తగిన ఆధారాలు, సాక్ష్యాలను ఉన్నాతాధికారులకు చూపించడం జరిగిందని వారు పేర్కొన్నారు. మా తండ్రి కిషన్, దిగ్నూర్ లో నివసిస్తు న్నారని చెప్పారు. మా తాత సిర్ పతి హీరాపూర్ లో నివాసము ఉండి, బతుకు దెరువు కోసం నిర్మల్ జిల్లా సారంగాపూర్ లో నివసిస్తున్నారని, అక్కడ కూడా వారు ఎస్టీలుగా ఉన్నారని వారు వివ రించారు. తమ కుటుంబం పై తప్పుడు ఆరోపణలు చేయడం మాను కోవాలని పలికారు.

# కాలుష్యాన్ని కాలుష్యాన్ని తగ్గిద్దాం - పచ్చదనాన్ని పెంచుదాం

**•ప్రపంచ పర్యావరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన**

**•ఏటూరునాగారం రేంజ్ అధికారి అబ్దుల్ రెహమాన్**





**ములుగు ప్రతినిధి,జూన్ 05(జనంసాక్షి):** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని, గురువారం మేడారం అడవుల్లో అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏటూరునాగారం రేంజ్ అధికారి అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. పర్యావరణ పరిరక్షణ అంటే సహజ వనరులను రక్షించడం మరియు, కాలుష్యాన్ని నివారించడం ఇది వాతావరణ మార్పు ఆవాస విధ్వంసం జీవన వైవిధ్యమని, నష్టం వంటి సమస్యలను ఎదుర్కోవడానికి ఆరోగ్యకరమైన జీవనం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, సహజ వానరులను సముచితంగా ఉపయోగించుకోవాలని, పర్యావరణ పరిరక్షణ మన అందరి కర్తవ్యం మనం పర్యావరణాన్ని కాపాడకపోతే, మనం మన ఆరోగ్యాన్ని జీవన ప్రమాదంలోకి, నెట్టివేస్తున్నట్టని కాబట్టి, మనం పర్యావరణాన్ని చేయాలని అన్నారు.

# ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని పరిరక్షించాలి

**-చెన్నారావుపేట ఏపిఎం ముక్కెర ఈశ్వర్**

**చెన్నారావుపేట, జూన్ 5(జనం సాక్షి):** ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని పరిరక్షించాలని చెన్నారావుపేట ఏపిఎం ముక్కెర ఈశ్వర్ అన్నారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డిఆర్డిఓ కౌసల్యాదేవిల పిలుపుమేరకు చెన్నారావుపేట మండలంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, గ్రామీణ ఉపాధి హామీ, గ్రామపంచాయతీల ఆధ్వర్యంలోవివిధ గ్రామాలలో మహిళలు,యువకులు, గ్రామపంచాయతీ సిబ్బంది, పర్యావరణ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పరిసరాలను పరిశుభ్రం చేయడం, ప్లాస్టిక్ నివారణలో భాగంగా వాడి పడేసిన ప్లాస్టిక్ ని సేకరించడం, ప్లాస్టిక్ నివారణ కొరకు చేపట్టాల్సిన కార్యక్రమాలను వివరించారు.గ్రామ సంఘాల ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నివారణ కోసం ర్యాలీ, ప్రతిజ్ఞ కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే మండలంలో వివిధ గ్రామాలలో స్వచ్ఛందంగా కలిసి పని చేయడం జరిగిందని ఏపిఎం ముక్కెర ఈశ్వర్, ఏపీవో అరుణ, మండల ప్రజా పరిషత్ సీనియర్ అసిస్టెంట్ నరేందర్ లు తెలిపారు. అలాగే మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ టైపిస్ట్ రజిత, గ్రామ పంచాయతీల కార్యదర్శులు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు కట్టయ్య, శ్రీలత, సుజాత, మంజుల, మాణిక్యం, గ్రామ సంఘాల మహిళలు, పాల్గొన్నారు.

## భారత సైన్యం అనుకుంటే ప్రపంచ పటంలో పాకిస్తాన్ ఉండదు

**-మోకాళ్లపై నిలిచి శరణు వేడితేనే విడిచిపెట్టాం: బిజె ఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి**



**నిర్మల్ రూరల్,జూన్ 5(జనంసాక్షి):** భారత సైన్యం అనుకుంటే ప్రపంచ పటంలో పాకిస్తాన్ ఉండదని బీజేఎల్పీ నేత,నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు.జిల్లా కేంద్రంలో గురువారం బిజెపి జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ అధ్యక్షతన ముధోల్ శాసనసభ్యులు రామారావు పటేల్ తో కలిసి,బిజెపి 11 సంవత్సరాల సుపరిపాలన పై జిల్లా కార్యశాల నిర్వహించారు.ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పాకిస్తాన్ ప్రభుత్వం మోకాళ్లపై నిలిచి శరణు వేడితేనే కనికరించామని ఆయన తెలిపారు.భారత సైన్యం అనుకుంటే పాకిస్తాన్ దేశాన్ని చరిత్ర పుటల్లో లేకుండా చేస్తామని ఆయన హెచ్చరించారు.11 సంవత్సరాల క్రితం భారత దేశం 11వ స్థానంలో ఉన్నప్పటికీ ప్రస్తుతం 4వ స్థానంలోకి చేరుకుందని ఆయన తెలిపారు.2047 నాటికి ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారతదేశం ఎదుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజాకర్షణ పథకాలతో మోడీ ప్రభుత్వం ప్రజలకు చేరువయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, బిజెపి నాయకులు మెడిసిమ్మరాజు,పడిపల్లి గంగాధర్, పాల్గొన్నారు.

## రైతులు రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలి



**ఖానాపురం, జూన్ 5 (జనంసాక్షి):** అన్నదాతలు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ విశ్వప్రసాద్ అన్నారు.గురువారం ఖానాపురం మండలంలోని రెవెన్యూ రాగంపేట, కొత్తూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. కొత్తూరు గ్రామ రెవిన్యూ పరిధిలోగల రైతులు 141 దరఖాస్తులు వివిధ సమస్యలపై అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. రాగంపేట గ్రామ రెవెన్యూ పరిధిలో గల రైతులు 96 దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా కలెక్టర్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి విశ్వప్రసాద్, వరంగల్ ఆర్డిఓ ఆఫీస్ ఏవో రమేష్ గ్రామాలను సందర్శించారు. రాగం పేటలో నర్సంపేటడివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి టి శ్రీనివాసరావు, కొత్తూరులో డిప్యూటీ తహసిల్దార్ రాజా రేణుక సదస్సులను పరిశీలించి రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ సుగుణ. సీనియర్ అసిస్టెంట్ వంశీ చౌహాన్. ఆర్డిఓ ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ సంపత్.ఎమ్మార్ఐ గాయత్రి. ఏ ఆర్ ఐ సి.హెచ్. స్వామి . సీనియర్ అసిస్టెంట్ గోవర్ధన్. మాధవి. సుధాకర్. శివకోటి. రమేష్. ఆర్డిఓ ఆఫీస్ జూనియర్ అసిస్టెంట్ సతీష్. రికార్డ్ అసిస్టెంట్ ఐలేష్. రవి. స్వామి. ఆఫీస్ సబార్డినేట్ వీరన్న పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా

**నడికూడ, జూన్ 5 (జనంసాక్షి):** రైతులకు నిరంతరంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు గాను త్రీఫేస్ ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్నట్టు డివిజనల్ ఇంజనీర్ సామ్యా నాయక్ అన్నారు. గురువారం రోజునసింగిల్ ఫేస్ వ్యవసాయ ట్రాన్స్ఫార్మర్ల స్థానంలో త్రీ ఫేస్ వ్యవసాయ ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేసే కార్యక్రంలో భాగంగా పరకాల రూరల్ సెక్షన్ పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన 63 కె.వి.ఎ త్రీ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ను ప్రారంభించి ఛార్జ్ చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ “లక్ష్మీపూర్, నడికూడ, నర్సక్కపల్లి, వెంకటాపూర్, ఐబోతుపల్లి ,చౌటపర్తి గ్రామాల్లో ఇప్పటికే ఉన్న అన్ని సింగిల్ ఫేస్ వ్యవసాయ ట్రాన్స్ఫార్మర్ల స్థానంలో త్రీ ఫేస్ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.దీని ద్వారా రైతులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా కలగడం తో పాటు వ్యవసాయ పరికరాల సమర్థవంతమైన వినియోగానికి ఇది తోడ్పడుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.ఇ ఎం.ఆర్.టి అండ్ కన్స్ట్రక్షన్ దర్శన్ కుమార్, ఎ.డి.ఇ కన్స్ట్రక్షన్ కిరణ్, ఎ.డి.ఇ ఆపరేషన్ దేవేందర్,ఎ.ఇ కన్స్ట్రక్షన్ అనిల్ కుమార్, ఆపరేషన్ ఎ.ఇ ఇందుజ , విద్యుత్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# పోడు రైతులకు ఆర్ఎస్పీ అండ

రైతుల ట్రాక్టర్లు, నాగళ్లను గుంజుకుంటున్నారని కన్నీరు పెడుతున్న రైతులు. మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల నుంచి, చుట్టూ ప్రాంతాలనుండి అటవీ శాఖ పోలీసులను దించా గ్రామంలో మోహరించి, యుద్ధ వాతావరణాన్ని తలపిస్తుందని భయపడుతున్న గ్రామస్తులు. వెంటనే అటవీ పోలీసు దళాలను దించా గ్రామం నుండి పంపించేయాలని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. రైతుల భూములు రైతులకు దక్కే దాక పోరాడుతామని, జైలుకు వెళ్లడానికైనా సిద్ధమేనని హెచ్చరించిన ప్రవీణ్ కుమార్. కనీసం గ్రామానికి వెళ్లడానికి కావలసిన బ్రిడ్జి నిర్మాణం కూడా చేయలేని చేతకాని దద్దమ్మలు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నారని ప్రవీణ్ కుమార్ ధ్వజం. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుండి రేవంత్ రెడ్డి రైతులను ఏడిపిస్తున్నారని, ప్రజా పాలన, ఇందిరమ్మ పాలన అంటే ఇదేనా అని ప్రశ్నించారు. రాజకీయాలకు అతీతంగా రైతుల బాధలు విని వారికి భూమి దున్నకొని బతికే అవకాశం, హక్కులు కల్పించాలని రేవంత్ రెడ్డికి సూచన. నా వల్ల కాదంటూ ప్రజల సమస్యలను గాలికొదిలేసిన ఎమ్మెల్యే హరీష్ బాబు. అచ్చుమైన కాదు, సచ్చేదిన్ రోజులు నడుస్తున్నాయని ప్రవీణ్ కుమార్ విమర్శించారు. రేవంత్ సర్కార్ పంట నష్టం జరిగితే పట్టించుకోలేదు, వరి ధాన్యం సకాలంలో కొనుగోలు చేయకపోవడం వల్ల, వర్షాలకు రోడ్ల మీద తడిసి ముద్దయితే చలించలేదు, ఇపుడు ఏకంగా రైతులను భూమినే దున్ననివ్వడం లేదంటూ మండిపడ్డ ప్రవీణ్ కుమార్. రైతులంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకింత కోపం అని నిలదీత. కామారెడ్డి డిక్లరేషన్, చేవెళ్ల డిక్లరేషన్, ఇంద్రవెల్లి డిక్లరేషన్, వరంగల్ రైతు డిక్లరేషన్ పేరుతో ఓట్లు వేయించుకొని రైతులు, ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం నిండా ముంచిందని విమర్శ. రైతులతో ప్రభుత్వం చర్చలు జరిపి, రాజకీయాలు వదిలి మానవతా దృక్పథంతో రేవంత్ రెడ్డి స్పందించాలని హితవు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇంచార్జి మంత్రి సీతక్క, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ ఈ గ్రామానికి వచ్చి రైతుల బాధలు చూడాలి. కొత్తగా పోడు కొట్టేది లేదని, మా భూములు మాకు ఇస్తే చాలని గ్రామస్థులు వేడుకుంటున్నా అధికారులు పట్టించుకోవడం లేదు.



## ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**మల్హర్, జూన్ 05(జనంసాక్షి) :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం రోజున ఏఎమ్మార్ ఆధ్వర్యంలో తాడిచర్ల ఓసీపీ లో మొక్కలు నాటడం జరిగింది. ప్రాజెక్టు వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలన్నారు. వేగంగా మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా మొక్కలు ప్రకృతి సమతుల్యతను కాపాడతాయన్నారు. నాటిన మొక్కలను తప్పక సంరక్షించాలన్నారు. ప్లాస్టిక్ భూతం నుంచి భూమిని పరిరక్షించాలని ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీనివాస్, సేఫ్టీ ఆఫీసర్ సురేష్ బాబు, ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ రామ్ కుమార్, హెచ్ ఆర్ డి జి ఎం రమేష్ బాబు, రాయ భాస్కర్, అభిషేక్, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## విద్యార్థి ఆత్మహత్య

**పెద్దవంగర జూన్ 05(జనం సాక్షి ) :** ఉరివేసుకుని విద్యార్థి మృతి చెందిన సంఘటన మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలంలోని కొరిపల్లి గ్రామంలో గురువారం జరిగింది. స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కొరిపల్లి గ్రామానికి చెందిన ఎడ్ల చిరంజీవి, చందన దంపతులకు ఇద్దరు కుమారులు విజయ్, నాని ఉన్నారు. చిరంజీవి తనకున్న కొద్దిపాటి వ్యవసాయం, తాపీ మేస్త్రి పనులు చేసుకుంటూ ఇద్దరు కుమారులను చదివిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. పెద్ద కుమారుడు ఎడ్ల విజయ్(18) ఇంటర్ చదువుతున్నాడు. తరచూ కడుపునొప్పి, అనారోగ్యంతో ఇబ్బంది పడడంతో తీవ్ర మనస్తాపం చెంది గురువారం ఇంటి వద్ద ఎవరు లేని సమయంలో ఫ్యాన్ కు ఉరి వేసుకున్నాడు. గమనించిన ఇంటి పక్క వారు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. వారు వచ్చి చూసేసరికి ఆయన అప్పటికే మృతి చెంది ఉన్నాడు. చిన్నతనం నుంచి కూలీ పనులు చేస్తూ కుమారులను చదివిస్తున్నానని దంపతులు రోదించడంతో పలువురు కంటతడి పెట్టారు. దీనిపై ఎస్ఐ క్రాంతి కిరణ్ ను వివరణ కోరగా మా దృష్టికి వచ్చిందని ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు.

## ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని పరిరక్షించాలి

- **చెన్నారావుపేట ఏపిఎం ముక్కెర ఈశ్వర్...**



చెన్నారావుపేట, జూన్ 5(జనం సాక్షి): ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని పరిరక్షించాలని చెన్నారావుపేట ఏపిఎం ముక్కెర ఈశ్వర్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డిఆర్డిఓ కౌసల్యాదేవిల పిలుపుమేరకు చెన్నారావుపేట మండలంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, గ్రామీణ ఉపాధి హామీ, గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో వివిధ గ్రామాలలో మహిళలు, యువకులు, గ్రామపంచాయతీ సిబ్బంది, పర్యావరణ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పరిసరాలను పరిశు భ్రం చేయడం, ప్లాస్టిక్ నివారణలో భాగంగా వాడి పడేసిన ప్లాస్టిక్ ని సేకరించడం, ప్లాస్టిక్ నివారణ కొరకు చేపట్టాల్సిన కార్యక్రమాలను వివరించారు. గ్రామ సంఘాల ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నివారణ కోసం ర్యాలీ, ప్రతిజ్ఞ కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే మండలంలో వివిధ గ్రామాలలో స్వచ్ఛందంగా కలిసి పని చేయడం జరిగిందని ఏపిఎం ముక్కెర ఈశ్వర్, ఏపీవో అరుణ, మండల ప్రజా పరిషత్ సీనియర్ అసిస్టెంట్ నరేందర్ లు తెలిపారు. అలాగే మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ టైపిస్ట్ రజిత, గ్రామ పంచాయతీల కార్యదర్శులు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు కట్టయ్య, శ్రీలత, సుజాత, మంజుల, మాణిక్యం, గ్రామ సంఘాల మహిళలు, పాల్గొన్నారు.

## ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ జెండా రెపరెపలాడాలి

- **స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలి**
- **జిల్లా పరిశీలకులు, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్**
- **ప్రజలతో మమేకంఅయితే అవకాశాలు అవే తలుపు తడుతాయి : స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**




**స్టేషన్ ఘన్పూర్, జూన్ 05 (జనంసాక్షి) :** ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా రెపరెపలాడేలా నాయ కులు, కార్యకర్తలు కృషి చేయాలని, ఎంపీ ఎన్నికల్లో ఏ విధంగా అయితే పనిచేశారో అదేవిధంగా స్థానిక సంస్థ ల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎన్నికల పరిశీలకులు, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు. చిల్పూర్ మండల కేంద్రం లో ని శేషాద్రి నిలయం గార్డెన్లో, స్టేషన్ఘన్పూర్ మండల కేంద్రంలోని ఎస్ కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సంస్థాగత ఎన్నికల సన్నాక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకుఅందేలా కృషిచేస్తూ పథకా లపై ప్రజల అవగాహన కల్పిస్తూ కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. ఏదైనా సమ స్యలుఉంటే స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావాలని, గ్రూపులు చేస్తే వచ్చే లాభం ఏమీ లేదన్నారు. గత తొమ్మిది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రశ్నిం చే హక్కు ప్రజలకు లేకుండా పోయిందని ఎవరైనా ప్రశ్నిస్తే కేసులుపెట్టేవారని,ధర్నా చౌకు లేకుండ చేశారని అన్నారు. ప్రభుత్వం వచ్చాక ప్రశ్నించే హక్కు కల్పిం చడం జరిగింది. కోట్ల అవినీతి సొమ్మును దోచుకున్న కెసిఆర్ కూతురు ధర్నా చౌక్ వద్ద ధర్నా చేస్తూ తన అయ్య మీద ఈగ వాలనియమని మాట్లాడడం విడ్డూ రంగా ఉందన్నారు. బిల్లా రంగాలు అయినా బండి సంజయ్, కిషన్ రెడ్డి ప్రతిరోజు సీఎం రేవంత్ రెడ్డి పై మాట్లాడటం తప్ప కేంద్రం నుండిరూపా యి కూడా తేలేకపోయారని అన్నారు. పేదలకు సన్న బియ్యం ఇస్తుంటే బిజెపి నాయకులు తామే ఇస్తామని చెప్తున్నారని, బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఎందుకు ఇవ్వడం లేదని ఆయన ప్రశ్నించారు. గ్రామ మండల పదవుల కోసం నాయకులు కార్యకర్తలు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ పార్టీ పటిష్టానికి సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవాలని, ఇప్పుడు ఆ అవకాశా న్ని ఏఐసిసి మనకు అందించిందని తెలిపారు. పూర్తి స్థాయి కమిటీలు ఏర్పాటు అయిన తర్వాత మండల కేంద్రాలలో పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేసి పార్టీని ప్రజలకు మరింత చేరువ చేయాలని సూచించారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ,ప్రజలకు సేవ చేసేవారి ని రాజకీయంగా అభివృద్ధిచేసే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఎన్నిక చేసిన వ్యక్తి పార్టీకి బలం కావాలె కానీ బరువు కాకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ పరిశీలకులు లింగం యాదవ్, మార్కెట్ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, చిల్పూర్ గుట్ట దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ చిర్ర నాగ రాజు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, గడ్డమీది సురేష్ కుమార్, నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, బొమ్మిశెట్టి బాలరాజు, పోలే పల్లి రంజిత్ రెడ్డి,మల్లారెడ్డి, లక్ష్మారెడ్డి,బేతి జయపాల్ రెడ్డి, పోగుల సారంగపాణి, నాగరబోయిన శ్రీరాములు, నీల గట్టయ్య, నీల రఘు, నీల శ్రీధర్, సునీల్, సింగపు రం వెంకటయ్య, ప్రభాకర్, సత్యం, కట్టయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

సాయంత్రం వరకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రభుత్వపరంగా నిర్ణీత ప్రొఫార్మాలో ప్రింట్ చేసిన దరఖాస్తులను అందజేయడం జరుగుతుందని అన్నారు. దరఖాస్తుల స్వీకరణ పూర్తయిన అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు సహకరించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును కలెక్టర్ పరిశీలన జరిపి, అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో సరైన విధంగా దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ విజయ భాస్కర్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నేడు గ్రామాలలో స్నేహ బాలికల కోసం ప్రత్యేక కార్యక్రమాలు

చెన్నారావుపేట, జూన్ 4(జనం సాక్షి): మండలంలో వివిధ గ్రామాలలో 14 నుండి 18 సంవత్సరాల బాలికల కోసం ఏర్పాటుచేసిన స్నేహ సంఘాల సమ్మర్ క్యాంపు ముగింపు సందర్భంగా నేడు శుక్రవారం ప్రత్యేక పోటీ కార్యక్రమాలను అన్ని గ్రామాలలో నిర్వహిస్తున్నట్లు చెన్నారావుపేట ఏపిఎం ముక్కెర ఈశ్వర్ గురువారం తెలిపారు. అలాగే విజేతలకు ఈనెల 10వ తేదీన ఆయా గ్రామాలలో బహుమతులు పంపిణీ చేయడానికి కార్యాచరణ చేపట్టామని తెలియజేశారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు జరిగే డ్రాయింగ్ పోటీల్లో పర్యావరణం, పర్యావరణ సమతుల్యత, ఓజోన్ పొర సమస్యలు, హరితహారం లాంటి అంశాలు ప్రస్ఫుటించే విధంగా చిత్రలేఖన పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

## ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**నర్సంపేట జూన్ 5 ( జనం సాక్షి) :** నర్సంపేట పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో మామిడి మొక్కలను టౌన్ సీఐ రఘుపతి రెడ్డి చేతుల మీదుగా మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మానవ మనుగడ అంతరించి పోకుండా ఉండటానికి ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు అలాగే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించి,భవిష్యత్త రాలను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైఉందన్నారు. పర్యావరణ వేత్త, ఉత్తమ సేవా అవార్డ్ గ్రహీత రాజశేఖర్. మాట్లాడుతూ ఓజోన్ పొర దెబ్బ తినకుండా, అధిక ఉష్ణోగ్రతలు అరికట్టడానికి ఇంధన కాలుష్యాన్ని నియంత్రించి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రవికుమార్, ప్రతిభ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు, గిరిగాని సుదర్శన్, స్వయంకృషి.స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు బెజ్జంకిబిప్రభాకర్, కాసుల వెంకటాచారి, గుంటి సంజీవ, పోలీసులు, వీరన్న, శ్రీలత, మహేష్, బిక్షపతి, రవిలు పాల్గొన్నారు.